# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.12.07.2018.**

**<u>పోలీస్ ఎస్కార్ట్ నుండి తప్పించుకుని పారిపోయిన కేసులో నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ 2017వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.348/2017 సెక్షన్ 224 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కంకిపాడు, దావులూరు గ్రామనికి చెందిన ఐతం రవిశేఖర్ అలియాస్ రవి(48) లకు ఈ రోజు అనగా ది.12.07.2018న 2వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు వారు నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో..పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గరికముక్కు రవికుమార్, పి.సి-1866, యమ్.రంగారావు, పి.సి-1907 ఇరువురు ది.19.05.2017వ తేదిన **క్రైం.నెం.263/2016 సెక్షన్ 420, 379, 468, 471 ఐ.పి.సి, క్రైం.నెం.68/2016 సెక్షన్ 420 ఐ.పి.సి** కేసులో ముద్దాయి అయిన ఐతం రవిశేఖర్‌ను జగ్గయ్యపేట జైలు నుండి తాడేపల్లి గూడెం ఎ.జె.యఫ్.సి.యమ్ కోర్టువారి ముందు హాజరు పర్చుటకు నిందితుడిని జగ్గయ్యపేట నుండి తీసుకుని తాడేపల్లి గూడెం కోర్టులో హాజరు పరచి తిరిగి నిందితుడిని జగ్గయ్యపేట తీసుకొస్తుండగా, రాత్రి సుమారు 07.00 గంటల సమయంలో విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్దదిగి జగ్గయ్యపేట బస్సు ఎక్కుటకు నడుచుకుంటూ వెళ్ళుతుండగా నిందితుడు రవిశేఖర్ ఎస్కార్ట్ పోలీస్‌వారిని బలవంతంగా క్రింద పడతోసి పారిపోవడం జరిగింది. ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ టి.మురళీగారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కంకిపాడు, దావులూరు గ్రామనికి చెందిన ఐతం రవిశేఖర్ అలియాస్ రవి(48)పై కేసు నిరూపించ బడటంతో, 2వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు శ్రీమతి జి.రాజేశ్వరి గారు, ఈ రోజు అనగా ది.12.07.2018న నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, నలుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---